నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 21 ఏప్రిల్ 2025 పేజీలు 8

# ఆధ్యాత్మికంగా ఎదిగి పునీతులు కావాలి



మాట్లాడుతున్న అన్యపోగు విక్టోరియా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు ఏసుక్రీస్తు పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా ఎదిగి పునీతులు కావాలని ఇండియన్ ఇవాంజీలికల్ రాష్ట్ర మహిళా కార్యదర్శి అన్యపోగు విక్టోరియా అన్నారు. ఆదివారం ఈస్టర్ సూర్యోదయ ఆరాధన కార్యక్రమాన్ని కోల్స్ సెంటినియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వమానవాళి పాపముల నిమిత్తం శిలువ మరణం పొంది మూడవ దినమున సజీవుడుగా లేచిన దినాన్ని పురస్కరించుకుని ఈస్టర్ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి అధ్యక్షులు లింకన్, కార్యదర్శి జాన్ విల్సన్, ఈస్టర్ కమిటీ నిర్వాహకులు శ్యాం సన్ పాల్, ప్రమోద్ బాబు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


దైవ సందేశాన్ని ఇస్తున్న పాస్టర్లు

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

- విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన చర్చిలు
- ఏసుక్రీస్తు పునరుద్దానంపై ప్రార్థనలు

మిగతా 2లో


పాల్గొన్న క్రైస్తవ సోదరులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నగరంలోని సిఎస్ఐ, కోల్స్, ఏబిఎన్, హోసన్న మందిరం, క్రీస్తు చర్చే మందిరం, బేతేలు చర్చి, మరియా చర్చి, ఎరుషలేము వంటి అనేక చర్చి మందిరాల్లో ఆదివారం ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు కల్వరి శిలువలో మరణించి తిరిగి మూడవరోజున ఆయన పునరుద్దానుడయ్యాడని క్రైస్తవుల ప్రగాఢ విశ్వాసం. అందుకనే చనిపోయి ఏసుక్రీస్తు సమాధి నుండి మూడవ దినమున లేచి బ్రతికిన విధానాన్ని క్రైస్తవులు పండుగగా గుర్తించి జరుపుకుంటారు. 40రోజుల పాటు క్రైస్తవ సోదరులు ఉపవాస దినాలు, ప్రార్థనలు చేసి ఆయన భక్తి భావాన్ని ప్రేమాభిమానాలను చాటుకుంటారు. ఈస్టర్ దినముతో లెంత్ డేస్ అనగా ఉపవాస ప్రార్థనలు ముగిసిపోతాయి. ప్రపంచవ్యాప్తంగా ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్దలతో ఆయా చర్చిల్లో ప్రార్థనలు చేసి ఆయన పునరుద్దానము గురించి బైబిల్ ద్వారా తెలుసుకుని ఏసుక్రీస్తు నిజమైన దేవుడని నమ్మి దేవుడు చూపిన మార్గంలో

# రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి శూన్యం

## ఏపి అంటే ఏ-అమరావతి,పి-పోలవరమేనా ?

## వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి ఏపి అంటే అమరావతి, పోలవరం మాత్రమేనని, రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పట్టడం లేదని వైకాపా జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని ఎస్‌వి కాంప్లెక్స్‌లో ఉన్న వైసిపి పార్టీ కార్యాలయం నందు కర్నూలు మేయర్ బివై రామయ్య, వైకాపా రాష్ట్ర నాయకుడు తెర్నేకల్ సురేందర్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ నిర్మాణం కోసం రూ.970కోట్లను ఖర్చు చేస్తుంటే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీ నిర్మాణానికి రూ.750కోట్లు ఖర్చు చేసేందుకు టెండర్లు పిలవడం విడ్డూరంగా ఉందన్నారు.

మిగతా 2లో

# సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాలి

- రాష్ట్ర మంత్రి టి.జి భరత్
- చంద్రబాబు బర్త్ డే సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి టి.జి భరత్


2లో

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చూసి తాను ఎంతో నేర్చుకోవాల్సి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. సీఎం చంద్రబాబు బర్త్ డే సందర్భంగా ఆదివారం కర్నూల్లోని అక్షయ బ్లడ్ బ్యాంకులో మంత్రి టి.జి భరత్ రక్తదానం చేశారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు బర్త్ డే సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

# పిడుగు పాటుకు ఇద్దరు యువకులు మృతి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** మండలంలో ఆదివారం రాత్రి భారీ ఉరుములు మెరుపుల శబ్దంలతో కూడిన భారీ వర్షాల వల్ల హనుమాపురం గ్రామానికి చెందిన గొల్ల గోవిందు కుమారుడు గొల్ల ఈరన్న అనే యువకుడు. అలాగే హెచ్. మురువణీ గ్రామానికి చెందిన కురువ తాయన్న కుమారుడు కురవ గడిగె అడివప్ప వయస్సు (40) అనే యువకులు పిడుగు పాటుకు గురైఅక్కడకక్కడే మృతి చెందారు . మరో నలుగురికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. మృతులు భార్యలు. తల్లిదండ్రులు బంధువులు. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.



2లో

పిడుగు పాటుకు హెచ్. మురువణీ గ్రామానికి చెందిన కురువ గడిగె అడివప్ప అనేయువకుడు మృతి...

# విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు

- ఎమ్మిగనూరుకు ఆర్డీయస్ ప్రాజెక్టును మంజూరు చేసిన వ్యక్తి సీబీన్
- చంద్రబాబు రికార్డులు బద్దలు కొనడం ఎవరి చేతకాదు
- విశ్వసనీయతకు పెద్దపీట వేశారు
- ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యే గృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 75 సంవత్సరాల నవ యుకుడు, సంక్షేమం మరోపక్క అభివృద్ధిని కొనసాగుతూ తెలుగువారి వేడి వాడిని ప్రపంచ పఠంలో పెట్టిన విజనరీ లీడర్ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదినం సందర్బంగా ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. సోమప్ప సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన 75 కేజీల భారీ కేక్ ను టీడీపీ శ్రేణుల నడుమ కట్ చేశారు. ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబుది వయసు నెంబర్ మాత్రమే అన్నారు

మిగతా 2లో

## విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు

**(మొదటిపేజి తరువాయి..)**

పాదయాత్ర చేసిన ఏ కార్యక్రమంల చేసిన తిరుగులేని విదంగా దూసుకెళ్తున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఎమ్మిగనూరు ప్రాంతానికి ఆర్డీఎస్ ప్రాజెక్టుకు 1900 కొట్టు మంజూరు చేసిన వ్యక్తి అన్నారు. ఈసారి ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తాగు సాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారన్నారు. కేంద్రంలో చక్రం తిప్పగల దమ్మున్న నాయకుడు సీబీబీదే అన్నారు. 40 సంవత్సరాల చరిత్రలో నాలుగు సార్లు సీఎంగా, అనేక సార్లు ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగరని ఆ రికార్డు బద్ధలు కొట్టడం ఎవరి చేతకాదన్నారు. 2024 ఎన్నికల్లో తనకు సీటు రాదని రకరకాలుగా ప్రయత్నాలు చేసిన నమ్ముకున్న పార్టీని, కుటుంబాన్ని విశ్వసనీయతకు మా కుటుంబానికి పెద్దపీట వేసి వారి రక్తం లో డీఎన్ఏ టీడీపీ ఉందని టికెట్ ఇచ్చి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారన్నారు. మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంలో వాట్సప్ గవర్నెన్స్, మరొక కార్యకర్త చనిపోతే ఐదు లక్షల భీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క అభివృద్ధిని కొనసాగిస్తూ మరోపక్క ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ 16 వేల పోస్టులను విడుదల చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉత్తుత్తి డీఎస్సీ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో నిజమైన డీఎస్సీ అన్నారు. అమరావతి సృష్టికర్త, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయగల దమ్మున్న నాయకుడు చంద్ర బాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకో వాలని వారు ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రి లో రోగులకు పాలు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు, పట్టణ, మండల, గ్రామాల, వార్డుల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి శూన్యం

**(మొదటిపేజి తరువాయి..)**

రాష్ట్రంలో రూ. 4వేల కోట్ల ఖర్చు చేస్తే రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి, కృష్ణా నది నుండి సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని పేరుతో చేసిన అప్పులను రాయలసీమ జిల్లాల ప్రజలు కట్టాలా, రియల్ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు చంద్రబాబునాయుడు అమరావతి పేరుతో లక్షలకోట్లను అప్పులు చేసి ప్రజలపై భారం వేస్తున్నారన్నారని చెప్పారు. కెఎంసి మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ రాజధాని కోసం లక్ష ఎకరాల్లో నిర్మించేందుకు కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, అమరావతి పేరుతో ప్రజలపై భారాలు మోపేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క జిల్లా కోసం 12జిల్లాల ప్రజలపై అప్పుల భారం వేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అమరావతి పేరుతో సొంత కంపెనీలకు దోచి పెట్టేందుకు చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారని తన సమీప బంధువు,మిత్రులకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలను ఇప్పటికే మొదలు పెట్టారని అన్నారు. వైకాపా రాష్ట్ర నాయకుడు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ అప్పులు చేసి అభివృద్ధి పేరుతో ప్రజలపై భారం వేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసేందుకు చంంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం, సంక్షేమ పాలనను కొనసాగించారు. లక్ష కోట్లతో రాజధాని నిర్మాణం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వస్తే కూటమి ప్రభుత్వం చేసిన దోపిడీపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## పిడుగు పాటుకు ఇద్దరు యువకులు మృతి

**(మొదటిపేజి తరువాయి..)**

పెద్దకడుబూరు మండల పరిధిలోని. హెచ్. మురువణీ. హనుమాపురం గ్రామాలకు చెందిన గొల్ల ఈరన్న. కురువ గడిగె అడివప్ప తో పాటు మరో నలుగురు వ్యక్తులు కలిసి ఎమ్మిగనూరు పట్టణం నుంచి ఆరు గంటల ప్రాంతంలో తమ స్వంత గ్రామాలైన హెచ్. మురువణీ. హనుమాపురంకు బయలు దేరుతుండగా అదే సమయం లో పట్టణ ణానికి సమీపంలో ఉన్న ఎస్. ఎం. ఐ. కాలేజీ దగ్గర వద్దకు చేరుకొనే సరికి భారీగా ఉరుములు మెరుపులు శబ్దంలతో కూడిన భారీ వర్షాలు కురవడంతో గొల్ల ఈరన్న. కురువ గడిగె అడివప్పలపై పిడుగు పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరిలించడం జరిగిందని వారు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాలి

**(మొదటిపేజి తరువాయి..)**

ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. తాను ఆయన మంత్రి వర్గంలో ఉంటూ పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అబి.వృద్ధిపై ఆయన ఆలోచన విధానం ఎంతో గొప్పదన్నారు. చంద్ర బాబునాయుడు నిరంతరం ముఖ్యమంత్రిగా ఉండుంటే ఆంధ్రప్రదేశ్.. దుబాయ్, సింగపూర్ మాదిరిగా అభివృద్ధి చెంది ఉండేదన్నారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు కేవలం సీఎం చంద్రబాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి వచ్చాయని మంత్రి చెప్పారు. బ్లూ పత్రికలో తమపై ఇష్టానుసారంగా వార్తలు రాస్తున్నారని.. ఇలాంటి రాతలను రాస్తే తాను చూస్తూ ఊరుకోనని, క్రిమినల్ డిఫమేషన్ కేసు వేస్తానని మంత్రి అన్నారు. తనకు కోర్టులపై పూర్తి నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రి తో పాటు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పలువురు నాయకులు రక్తదా నం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, హజ్ కమిటీ



సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు ఆకెపోగు ప్రభాకర్, సోమిశెట్టి నవీన్, కార్పొరేటర్లు కురువ పరమేష్, క్రైప పద్మలతా రెడ్డి, సీనియర్ నాయకులు రామాం జనేయు లు, గున్నామార్క్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**(మొదటిపేజి తరువాయి..)**

పయనించడానికి అందరు పూనుకోవాలని పాస్టర్లు తెలియజేశారు. శిలువలో ఏసుక్రీస్తును వేలాడతీసిన సమయంలో ఆయన పలికిన ఏడు మాటలు యొక్క విషయాలపై పాస్టర్లు భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల రెవరెండ్ పాస్టర్లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ ప్రపంచానికి శాంతి సమాధానం, ప్రేమ, దయ, కృప వంటి అనేక మంచి మార్గాలను, బోధనను ప్రజలకు బోధించాడని అదేబాటలో భక్తులందరు నడుచుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను సరైన మార్గంలో నడవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరలోక సంబంధమైన ఆశీర్వాదముల కొరకు వెతుకుతూ ప్రభువు సాక్షిగా నిలిచాడని అన్నారు. ఏసుక్రీస్తు సమాధి నుంచి సజీవుడై లేచాడని అన్నారు. ఆయా చర్చిల్లో ఏసుక్రీస్తు పునరుద్ధాన గీతాలను భక్తులు ఆలపించారు. ఈస్టర్ పండుగ సందర్బంగా నగరంలని ఆయా చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే ఈస్టర్ పండుగ సందర్భంగా హోసన్న మందిరంలో పిడిపాల్ బైబిల్ వ్యాఖ్యలను వివరించారు. ఎరుషలేము చర్చిలో బ్రదర్ దేవి ఈస్టర్ ప్రాముఖ్యత గురించి వివరించారు. రెవరెండ్ డాక్టర్ ఐసి ఆశీర్వాదం ఆరాధన ప్రార్థనలు చేశారు. సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ అనిల్ కుమార్ సామ్యూల్ ఏసుక్రీస్తు పునరుద్దాందాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, పాస్టర్లు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్టాభివృద్ధికి సిఎం చంద్రబాబు నిరంతర కృషి

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రభివృద్ధికి సి ఎం చంద్రబాబు నాయుడు నిరంతరం కృషిచేస్తున్నాడని నంద్యాల పార్లమెంట్ టిడిపి పార్టీ రైతుసంఘం అధ్యక్షులు సిద్ది సత్యనారాయణ అన్నారు ఆదివారం మండలకేంద్రందొర్నిపాడు లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి నాయకులు భార్గవరామ్ నాయుడు టిడిపి యువనాయకుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలుకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా సిద్ది సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం



రాష్ట్రభివృద్ధికి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేయడం అయన పాలన దక్షతకు నిదర్శనమని అయన అన్నారు 4వ సారి సి ఎం గా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రబాబు గారి విజన్ నిరంతరం పనిలో చూపే ఉత్సహం అద్భుతం అని భవిష్యత్ ను ముందుగానే అంచనా వేసి అందుకు అనునుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకం అని అయన ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపు కోవాలని ఆయనకు సంపూర్ణ ఆయు రారోగ్యాలు ఆనందాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు అయన తెలిపారు ఈ కార్యక్రమం నంద్యాల పార్లమెంట్ టిడిపి పార్టీ రైతు సంఘం అధ్యక్షులు సిద్ది సత్యనారాయణ. శ్రీనివాసులు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## అనితర సాధ్యుడు అలుపెరగని జననేత.. సీఎం చంద్రబాబు

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రభివృద్ధిలో అనితర సాద్యుడని ప్రజలకు సుపరిపాలన అందించడంలో అలుపెరగని నేత అని కొండాపురం టిడిపి నాయకులు పైడెలా పవన్ రెడ్డి. చవ్వా శివారెడ్డి లు అన్నారు ఆదివారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. టిడిపి నేత భార్గవ్ రామ్ నాయుడు టిడిపి యువనాయకుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి ఆదేశాల మేరకు పైడెలా పవన్ రెడ్డి. చవ్వా శివారెడ్డి గ్రామ టిడిపి యువనాయకుల ఆధ్వర్యంలో టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా కుంగిపోయి అభివృద్ధి కీ నోచుకోని శాంతిభద్రత లు క్షిణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పూర్వ వైభవం తీసుకొని రావడం చంద్రబాబు నాయుడు లాంటి దర్శనికునికి మాత్రమే సాధ్యం అని నిత్యం ప్రజా హితం కోసం పరితపించే ప్రజా నాయకుడని అలాంటి నాయకుడు మరెన్నో హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు చంద్రబాబు నాయుడు విజన్ నిరంతరం పనిలో చూపే ఉత్సహం అద్భుతం అని భవిష్యత్ ను ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదయాకం అని వజ్రోత్సవ జన్మదిన శుభ సమయాన చంద్రబాబు నాయుడు కు సంపూర్ణ ఆయుష్షు ఆనందాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పైడెలా పవన్ రెడ్డి. చవ్వా శివారెడ్డి టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఓర్వకల్లు మండల కేంద్రంలో టిడిపి మండల కన్వినర్ గోవిందురెడ్డి గ్రామంలో నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. లొద్దిపల్లె గ్రామంలో పరమేశ్వరరెడ్డి, పెద్ద గిడ్డయ్య, టిడిపి నాయకుల ఆద్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మీదివేముల గ్రామంలో టిడిపి నాయకులు రామాంజనేయులు ఆద్వర్యంలో గ్రామంలోని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నన్నూరు గ్రామంలో టిడిపి నాయకులు విశ్వేశ్వరరెడ్డి, విజేయుడు, సర్కార్, ఖాజామియా, పటేల్ మోహన్ ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గుట్టపాడు గ్రామంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు, సర్పంచ్ మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో, పాలకోలు గ్రామంలోసుధాకర్‌రెడ్డి ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉయ్యాలవాడ,ఉప్పలపాడు బైరాపురం, పూడిచెర్ల, శకునాల గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సిఎం చంంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటిన

# న్యూక్లియస్ విద్యార్థులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మురలీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37 పర్సంటైల్ సాధించిందని, అదేవిధంగా మరో 7 మంది విద్యార్థులు 90కి పైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. లిఖిత్ 97.62, పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 95.03 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, తస్నీమ్ 91.87 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరిలో కార్తిక 24, లికిత్ 1010, .సంతోష్ 8740, ఆల్ ఇండియా క్యాటగిరీ ర్యాంకులు సాధించినట్లు ప్రకటించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. న్యూ క్లియస్ కళాశాల నుంచి మొత్తం మీద 23 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారని, ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి కళాశాలలో సిద్ధమవుతున్నట్టు తెలిపారు. నంద్యాల ప్రాంత ప్రజలకు సమీపంలో జేఈఈ, నీట్ మరియు సీ. ఏ. సంబంధిత నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదరించి, సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తమ కళాశాల అధ్యాపకులకు న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# ప్రజల ఆశాజ్యోతి చంద్రబాబు నాయుడు

**– ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్లు, బ్రెడ్ల పంపిణీ**



పండ్లు, బ్రెడ్లు అందజేస్తున్న మంత్రి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రజల ఆశాజ్యోతి, విజనరీ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శిశ శంకర్ యాదవ్, వాకా వరప్రసాద్ యాదవ్‌లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు 75వ జన్మదినం పురస్కరించుకుని ఏవిఆర్ ప్రాసద్, వాకా శివశంకర్‌లు రోగుల కోసం చ క్కటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని విజన్‌తో నడిపించే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రజల తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.రవికృష్ణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే వక్ఫ్ సవరణ చట్టం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే వక్ఫ్ సవరణ చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ సీనియర్ నాయకులు మేడా మురలీధర్, కశెట్టి కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన ముస్లింలు, మహిళలు, యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపేందుకే వక్ఫ్ సవరణ చట్టం 2025ను ప్రధాని మోడి తీసుకురావడం జరిగిందన్నారు. ముస్లింలు తమ తదనంతరం తమ ఆస్తులను పేద ముస్లిం ప్రజలకు విద్యా, ఉపాధి కోసం అల్లాహ్‌కు రాసి ఇచ్చే ఆస్తులను వక్ఫ్ అంటారని అన్నారు. ఆస్తుల నిర్వహణ చూసే ముతావలీలు ఈ ఆస్తులను పర్యవేక్షించి తద్వారా వచ్చే ఆదాయాలను పేద ముస్లిం ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని అన్నారు. అందుకే వక్ఫ్ బోర్డును పటిష్టపరిచేలా చట్టాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ నిమ్మకాయల సుధాకర్, చాందిని, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

గోనెగండ్ల మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మణిమంజరి తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంకు మండల అధ్యక్షుడు నసూరుద్దీన్ అధ్యక్షతన సాగనుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో మణిమంజరి మాట్లాడుతూ ఈ సమావేశంకు మండలంలోని పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచ్లు హజరుకావాలని కోరారు. ఆయాగ్రామాలలోని పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె అన్నారు. సమావేశం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో సమావేశ భవనం నందు ప్రారంభం అవుతుందని తెలిపారు.

## జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు



**కల్లూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల అవసరమని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అన్నారు. ఆదివారం కర్నూలు నగర శివారులోని సిఆర్ఆర్ సెకండరీ చైతన్య స్కూల్ క్యాంపస్ లో డాక్టర్ డి ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు, ఉమ్మడి కర్నూలు జిల్లా చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదని పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే చదువుతోపాటు శారీరక వ్యాయామాలు, క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ స్వర్గీయ డాక్టర్ బి.ఎస్.రావు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దేందుకు ఈ విద్యాసంస్థ లను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగానే విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల కర్నూలు జోన్ పీఈటి ఇంచార్జి డీకే రవీందర్ రెడ్డి, రంగారెడ్డి, ఆర్ ఐ లు పిడి వెంకటేష్ సీతారామరెడ్డి రామాంజ నేయులు కేకే చౌదరి, చైతన్య పాఠశాల ఒకటి నుంచి పది బ్రాంచ్ లకు చెందిన పాఠశాల ప్రిన్సిపల్స్, పీఈటీలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళలను మరింత ప్రోత్సహిస్తాం : డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 16వ తేదీ, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి రోజున ప్రభుత్వం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను గురు రాజా విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు మౌలాలి రెడ్డి,షేక్షావలి రెడ్డి శాలువా, పూలమాల,జ్ఞాపిక తో సత్కరించి అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన దర్శకత్వంలో కళారాధన, గురురాజా స్కూల్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాలలో వరుసగా ఏడు సంవత్సరాలు బాలల సాంఘిక నాటికల విభాగంలో రెండు బంగారు, రెండు వెండి, రెండు కాంస్య నంది అవార్డులు అందుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ఇటువంటి ఘనత సాధించిన ఏకైక సంస్థ కళారాధన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్.మధుసూదన రెడ్డి, లయన్స్ క్లబ్ నాయకులు మనోహర్ రెడ్డి శివకుమార్ రెడ్డి, విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గాలివాన బీభత్సం .. కూలిన భారీ వృక్షం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పలుచోట్ల పెద్దపెద్ద చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపోయి గాలి దాటికి పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఒక్కసారిగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

## ముళ్లు కంపచెట్లు మధ్యన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో ఇటీవల విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. అయితే ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ముళ్లు కంపచెట్లుతో నిండి పోయిందని స్థానిక కాలనీ వాసులు తెలిపారు. అయినా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్లు కంపచెట్లును విద్యుత్ శాఖ అధికారులు వాటిని తొలగించక పోవడంతో అవి మరింత పెరిగి ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఉన్న దట్టమైన ముళ్ళు కంపను తొలగించాలని స్థానిక కాలనీ వాసులు అధికారులను కోరారు.

## ఈనెల 23, 24వ తేదిల్లో పొలిరి వర చిదంబరస్వామి ఆరాధనోత్సవాలు



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపాన వెలసిన శ్రీశ్రీ పొలికి వర చిదంబర స్వామి ఆరాధన మహోత్సవాలను ఈనెల 23, 24వ తేదిల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరాధన మహోత్సవాలలో భాగంగా 23, 24వ తేదిల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, వక్తలచే సత్సంగ కార్యక్రమం, అఖండ భజన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని చిదంబరస్వామి ఆరాధనోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పెద్ద మార్కెట్ వద్ద ఎంపీటీసీ నూర్ అహమ్మద్ అన్న కుమారుడు వివాహ శుభకార్యానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూ వరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసీపీ మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, శేషం తిరుపం రెడ్డి, తదితరులు ఉన్నారు.

సూర్య

సోమవారం | 21 ఏప్రిల్ 2025

# ఘనంగా సీఎం నారా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక రైస్‌మిల్లులో టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గొవిందగౌడ్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కేక్‌ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. జననేతకు జై..జైలు కొట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సిల్వర్ జూబ్లీ జన్మదిన వేడుకలను జరపుకున్నారని ఆయన ఇంకా వందేళ్ళు జీవించి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తు అన్నివర్గాల వారికి ఆసరా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కడే అన్నారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ కన్వీనర్ తిప్పయ్య, నాయకులు పంపాపతి,ఎర్రిస్వామి,దిడ్డి వెంకటేశ్,మాజీ కన్వీనర్ వీరనగౌడ,మైనార్టీ నాయకులు మోయిన్, జాకీర్,మాబాష,జంగాలి రామాంజిని,తోక వెంకటేశ్, సాయిబేస్,చిన్న మల్లయ్య,మంగలి వెంకటేశ్,ధనుంజయ, బిజేపి నాయకులు చిదానంద,ప్రసాద్,మహేశ్,ఉలిగన్న, జనసేన నాయకులు నాగరాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆళ్లగడ్డ లో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వగృహంలో ఆళ్లగడ్డ మండల టిడిపి కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ హుసేన్ భాష, టీడీపీ పట్టణ నాయకులు చక్రి, చింతకుంట్ల హర్ష వర్ధన్ రెడ్డి, బండారు శివ తదితరులు కేక్ కట్ చేసి ఒకరు తినిపించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**పాములపాడు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి . చంద్రబాబు నాయుడు75వ పుట్టినరోజు సందర్భంగా పాములపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేటితో 75 ఏళ్లు నిండి 76వ ఏట అడుగుపెడుతున్నారు. దేశ రాజకీయాలతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు చెరగని ముద్ర వేశారని . 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగింది. సైదరాబాద్ రూపశిల్పిగా నగరాన్ని విశ్వవేదికపై నిలిపిన చంద్రబాబు, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అమరావతి రాజధానికి చంద్రబాబు సరికొత్త ఆలోచనలు తోడయ్యాయి. నవ నగరాలు సమ్మిళితమయ్యేలా అమరావతికి రూపకల్పన చేస్తున్నారు. మే 2వ తేదీన ప్రధాని మోదీతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, నాయకులు హరినాథ్ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, రాయపాటి గోవిందు, జిఎం రవి, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి, ఇజమల్ల మధు కృష్ణ, రాముచౌదరి, గజ్జల భాస్కర్ రెడ్డి, పూసల కృష్ణ, సురేష్, కరీం భాష, వెంకటేశ్వర్ రెడ్డి హరి ప్రసాద్, సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజును మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము బండి ఆత్మకూరులోని టిడిపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి,మైనార్టీ నాయకుడు జాకీర్ ,బారెడ్డి మధు ఆధర్వంలో ఘనంగా నిర్వహించారు.సిఎం చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపిస్తే, ఆత్మవిశ్వాసంతో ఏదైనా చేయగలరని చంద్రబాబు చూపించారని స్పష్టం చేశారు. చంద్రబాబు దార్శనికత, ఆయన పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు.ఎటువంటి ఆధారాలూ చూపకుండా 52 రోజులు జైలులో పెట్టినా భరించి, గత నిరంకుశ ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా ,రాష్ట్ర పాలనను మళ్ళీ గాడిలో పెట్టారన్నారు.వినూత్న ఆలోచనలతో దార్శనికత ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నిలిచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. సంస్కరణ ఫలాలు పేదవారికి అందించారు. ఐటీ, బీటీ రంగాలను ప్రోత్సహించి హైదరాబాద్‌ను అంతర్జాతీయ పటంలో అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఐటీ రంగంలో రాణిస్తున్నారంటే ఇందుకు చంద్రబాబునాయుడు గారు చూపిన చొరవే కారణమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి,సుబ్బా లక్ష్మయ్య,కొత్తూరు నాగేశ్వర రావు, ఆంజద్,మురళీధర్ రెడ్డి ఆంజాత్,సుబ్బయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యువతకు ఉద్యోగా... ఉపాధి కల్పనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని రాష్ట్ర రైతు టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. కర్నూలు జిల్లా టిడిపి తెలుగు మహిళ ఉపాధ్యక్షు రాలు మాజీ ఎంపిపి నరవశశిరేఖలు పేర్కొన్నారు. ఆదివారం పెద్దకడుబూరు మండల కేంద్రంలో నరవ రమాకాంతరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు సమావేశంలో ఆయన ముందుగా కేక్ ను కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ రాజకీయల్లో అతడు సిద్ధహస్తుడు. అంతేకాకుండా అపర చాణిక్యుడుఅని అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు తన పాలనలో ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.అధేవిధంగా తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లును ఎదుర్కొన్న మహామనిషి అని వారు అన్నారు. అనంతరం హనుమాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా కార్యకర్తలకు టిడిపి సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లీఖార్జున. మీసేవా అంజినయ్య. తలారి అంజి. బోగ్గులనరసన్న. రామన్న. ఎంజినరసన్న. వీరేష్ గౌడు. బ్రోకర్ లక్మన్న. బొగ్గుల తిక్కన్న. రంగాపురం మహదేవ్. గంగులపాడు సోమన్న. వివిధ గ్రామాల నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గోనెగండ్ల, **మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడి 75వ జన్మదిన వేడుకలను మండల టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడి 75 జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన గోనెగండ్లలో టీడీపీ కార్యాయలం ఆవరణంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి శుబాకాక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు బేతాళబడేసా, తిరుపత్యనాయుడు, తిమ్మారెడ్డి, రంగముని, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ షేక్షావలి. రాజేష్, హరికృష్ణ, రమణ, భారతం రహంతుల్లా, మిన్నల్ల, పకృద్దీన్, రఫీక్, ఐరన్ బండ బాషా, నూర, మదీనాపాల్గొన్నారు.




**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టీడీపీ మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే పట్టణంలోని గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారిణి సుమలత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని చెంచు కాలనీలో గిరిజన మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు అమీర్ హంజా, మైనార్టి నాయకులు హిదాయత్ అలీఖాన్, డా.జాకీర్ హుస్సేన్, టైలర్ సయ్యద్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ప్యాపిలి టిడిపి కార్యాలయంలో మండల ఇంచార్జ్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్‌ను కట్ చేసి సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, గడ్డం అంకిరెడ్డి, బత్తుల రమేష్‌రెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, గుడిపాడు వెంకటరెడ్డి, రామ్మోహన్‌యాదవ్, కొంగనపల్లి మధు, గండికోట పెద్ద రామాంజినేయులు, మెట్టుపల్లి సుదర్శన్, ప్రిన్సిపాల్ మధు, గడ్డం ప్రసాద్‌రెడ్డి, కడితం ప్రతాప్‌రెడ్డి, గండికోట రమేష్, పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.




**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జి సి పాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 75 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ ఉప సర్పంచ్ కూసు చిన్న లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న లింగారెడ్డి మాట్లాడుతూ దారీ తపిన రాష్ట్ర పాలనను తిరిగి తన పరిపాలనాదక్షతతో అభివృద్ధి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకున్న గొప్ప రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. 75 సంవత్సరాల తన జీవితంలో ఎక్కువ భాగం రాజకీయాలలో ఉండే అధికారంతోపాటు ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తూన్నారన్నారు. రాష్ట్రంలో ఐటి, హైటెక్ సిటీ పారిశ్రామిక అభివృద్ధితోపాటు విద్యలో సంస్కరణలు తీసుకుని వచ్చి తెలుగు రాష్ట్రాలను ప్రపంచపటంలో నిలిపిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎటువంటి ముఖ్యమంత్రి తెలుగు రాష్ట్రాలకు ఉండడం గర్వకారణమని మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవున్ని ప్రార్థించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.వీరితోపాటు టిడిపి నాయకులు చంద్రపాల్,డిష్ సుబ్బయ్య, మోహన్ ,మాబుసాహెబ్ గోపాల్, నాగిరెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా మండలం వ్యాప్తంగా ఘనంగా బాబు పుట్టిన రోజు వేడుకలు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కేక కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఓర్వకల్ మండల కేంద్ర లో టిడిపి నాయకులు మండల కన్వీనర్ గోవిందరెడ్డి గ్రామం లోని టీడీపీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, లొద్దిపల్లె గ్రామంలో పరమేశ్వర్ రెడ్డి పెద్ద గిడ్డయ్య, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు, మీదివేముల గ్రామంలో టిడిపి నాయకుల రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలోని నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, నన్నూరు గ్రామంలో టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి విజయుడు, సర్కార్, కాజా మియా పటేలా మోహన్ ఆధ్వర్యంలో గ్రామంలోని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గుట్టపాడు గ్రామంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పాలకొల్లు గ్రామంలో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఉయ్యాలవాడ ఉప్పలపాడు బైరాపురం పూడిచేర్ల,శకునాల, గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రత్యేక పూజలు అందుకుంటున్న ఎమ్మెల్యే గిత్త

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా ఆదివారం రోజున అగ్నిహెూమాలు, జలాభిషేకాలు, వేదపండితుల, మంత్రోచ్ఛరణల మధ్య అభయాంజనేయస్వామి వైభోగంగా కొలువుదీరారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో విగ్ర ప్రతిష్ఠాపన కొరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా వేదపండితుల మధ్య ప్రత్యేక పూజలతో శ్రీరామ జయరామ జయజయరామ అంటూ, అంజనేయస్వామి నామస్మరణతో గ్రామ వీధులు మారుమ్రోగాయి. వేలాది మందివీక్షిస్తుండగా స్వామి వారు పూలతో అందంగా అలంకరించబడి, అంగరంగ వైభవంగా కొలువుదీరారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించారు అనంతరం విగ్రహ ప్రతిష్ఠకు వచ్చిన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మిత్రులందరికీ కాతా రమేష్ రెడ్డి రమణారెడ్డి సంపంగి రవీంద్రబాబు సహకార సొసైటీ మాజీ చైర్మన్ నాగ తులసి రెడ్డి సర్పంచ్ ఉషారాణి వైసీపీ సీనియర్ నాయకుడు సర్వేశ్వర్ రెడ్డి చిన్న పుల్లారెడ్డి వైస్ ఎంపీపీ నబి రసూల్ మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

## – మంత్రి ఎన్ఎండి ఫరూక్



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ సమక్ష్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, ప్రజల సౌకర్యార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. వారి దాహార్తి తీర్చడం అభినందనీయమని అన్నారు. సేవా భావంతో మరింత మంది ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



కూటమి నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



చికిత్స పొందుతున్న మహిళకు
బ్రెడ్ అందిస్తున్న మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఆయన చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని ఏపి రాష్ట్ర విత్తనాబివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎంఎస్ఆర్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి సిఎం చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, పాలు పంపిణీ :–** సిఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని డోన్ నియోజకవర్గం టిడిపి యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి యువకులతో కలిసి రోగులకు బ్రెడ్లు, పండ్లు, పండ్ల రసాలు పంపిణీ చేశారు. అనంతరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి ఆర్‌ఈ. రాఘవేంద్ర, రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, యాపదిన్నె గ్రామ సర్పంచ్ ం ామిరెడ్డి, కొచ్చెర్వు నాగన్న, నాయకులు అజీజ్, చక్రపాణిగౌడ్, సిటీకేబుల్ కిరణ్, కొచ్చె ర్వు మధుసూదన్, ఉంగరానిగుండ్ల మెట్ట మద్ద య్య, శేఖర్‌గౌడ్, ఉంగరానిగుండ్ల మద్ద య్య, కార్యకర్తలు, ఎంఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకలు

### రక్తదానం చేసిన మంత్రి టీజీ భరత్

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు







**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి టీజీ భరత్ బాబు జన్మది నోత్సవాన్ని పురస్కరించు కొని రక్తదానం చేశారు. జిల్లా తెదేపా కార్యాలయం లో పార్టీ అధ్యక్షుడు తిక్కారె డ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తిక్క రెడ్డి తో పాటు మంత్రి టీజీ భరత్, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కెవి సుబ్బారెడ్డి సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామ ముఖ్యమంత్రి చంద్రబాబు

**– నంద్యాలలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిరునామ అని మార్కెట్ యార్డు చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు అన్నారు. నంద్యాల పట్టణంలోని మార్కెట్ యార్డులో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిబాబు ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటి సభ్యుల తో ఆయన వేడుకలను పురష్కరించుకొని భారీ కేక్‌ను కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నూతన కమి టి ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంద న్నారు. ఈ కా ర్యక్రమానికి జిల్లా మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి తోపాటు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రైతు సంఘాల నా యకులు, రైతులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఉర్దూ అకాడమి డిఐ ఆస్మద్దీన్, న్యాయవాది బాబు, దుమావత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు**

**– మండ్ల గుర్రప్ప**

రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగని పోరాట యోధుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని నంద్యాల మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప అన్నారు. నంద్యాల మండలం చాబోలు గ్రామంలో గుర్రప్ప ఆధ్వర్యంలో చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు. గుర్రప్ప మాట్లాడుతూ మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించా మన్నారు. చంద్రబాబు రాష్ట్ర నవనిర్మాత సృష్టికర్త అన్నారు. ఈ కార్యక్రమంలో బాల హుసేని, ముల్లా షబ్బీర్, లింగమయ్య, మనోహర్, పెద్దయ్య, విజయ్, చక్రి, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిశ్చితార్థంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

గోస్పాడు మండలం నెహ్రూనగర్ గ్రామంలో టీడీపీ నాయకులు వేమారెడ్డి కుమార్తె లక్ష్మి ప్రసన్న, నూతన వరుడు రవిచంద్రారెడ్డి నిశ్చితార్థ వేడుకల్లో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలకు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, టీడీపీ నేత ఎన్‌హెచ్ ప్రసాద్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వరరెడ్డిలు పాల్గొన్నారు. సుధాకర్ నాయుడు, శ్రీనివాసరెడ్డి, శివరామిరెడ్డి, బాలీశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, కాదర్‌బాష, బుగ్గరాముడు, వెంకట లింగారెడ్డి, నందం బాబు రావు, గోస్పాడు హుసేన్‌లు హాజరయ్యారు.

**ప్రజల ఆశాజ్యోతి చంద్రబాబు**

ప్రజల ఆశాజ్యోతి చంద్రబాబు అని 9వ వార్డు ఇన్‌చార్జి గాజుల శ్రీను అన్నారు. నంద్యాల పట్టణం గుడిపాటి గడ్డలోని పొదుపు భవనంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాజుల శ్రీను, బోయ రామకృష్ణలు మాట్లాడుతూ చంద్రబాబు అభివృద్ధి , సంక్షేమాన్ని సమపాలలో అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధిని ఆయన జీవనం పోస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి రవి, సురేష్, సునీల్, మహిళలు







# రాష్ట్రానికి దిక్సూచి నారా చంద్రబాబు నాయుడు...



**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి దిక్సూచిలాగా అభినవ యువకుడ ిగా మార్గ నిర్దేశకుడిగా వెలుగుచున్న నిత్య విద్యార్థి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి,వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలు అన్నారు.ఆదివారం ఆలూరు పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆలూరు పట్టణంలో టిడిపి రాష్ట్ర మహిళా నాయకులు వైకుంఠంజ్యోతి ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైకుంఠం అభిమానులు ,టిడిపి కార్యకర్తలు, నాయకులు మద్య అంబెద్కర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాల వే సి అలాగే వాల్మికి విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు. అనంతరం వైకుంఠం నివాసం ముందు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనపై పోరాటం చేసినందుకు 50 రోజులు జైల్లో పెట్టినా వెన్నుతిప్పక రాష్ట్ర ప్రజల కోసం తన ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధం అయిన వ్యకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. అనంతరం చంద్రబాబు జన్మదిన వేడకల్లో వడదెబ్బతో మరణించిన సురేంద్ర నాయుడు కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబానికి తమ సానుబూతి తెలిపారు.కార్యక్రమంలో వైకుంఠం సాయిదినేష్, సాయిశ్రీరాం,టిడిపి నాయకులు రామచంద్రనాయుడు, చిన్న హ్యాట శే షగిరి,మాజీ ఎంపిపిలు కృష్ణ యాదవ్, బిల్లేకల్లు వెంక టేష్, విజయ్‌గౌడు,విష్ణురెడ్డి,వెంకటేష్ చౌదరి,బిసి సెల్ రాష్ట్ర నాయకులు మనేకుర్తి రాజశేఖర్,ఈరన్న గౌడు,నర్సిరెడ్డి,బెంగుళూర్ కిషోర్, శీనప్ప, మల్లికార్జున,సవారి, రామాంజనేయులు, విశ్వ,అఖిల్ యాదవ్, ఈరన్న, నరసింహులు,షేక్షావలి,రాము, సుదర్శన్, రఘులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లి రూరల్ న్యూస్.** బనగానపల్లి మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే నేట్ల పెద్ద సంజీవ రెడ్డి కీ.శే బాల సుబ్బమ్మ గారి మనవడు కీ.శే నేట్ల పవన్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు నేట్ల జయ రామిరెడ్డి శ్రీమతి వెంకట లక్ష్మమ్మ గారు 25,116/- రూ చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి గారి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# దేశం గర్వించదగ్గ నేత సిఎం చంద్రబాబునాయుడు

### - ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశం గర్వించదగ్గ నేత అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జెఏసి చైర్మన్ బి శ్రీరాములు ఆద్వర్యంలో హోమ్ ఆఫ్ హోప్ చిన్నపిల్లల ఆశ్రమంలో సిఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, తెదేపా యువ నాయకుడు జనార్థన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై సిఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా పిల్లలకు దుస్తులు, రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం చిన్నపిల్లల మద్య కేక్‌కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిజేసి పిల్లలకు మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ్యాంధ్రను అభివృద్ధి వైపు నడిపిస్తూ అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. పాణ్యం నియోజకవర్గంలో జయరాజ్ స్టీల్, ఎయిర్పోర్ట్, డిఆర్‌డిఓ ఇంకా చాలా పరిశ్రమలు తెచ్చారని నూతనంగా సెమీ కండక్టర్, డ్రోన్ హబ్, ఇంకా పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తున్నారన్నారు. రూ.1700కోట్లతో ఓర్వకల్ పారిశ్రామిక హబ్‌ను అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొలను సుధాకర్‌రెడ్డి, పెరుగు పురుషోత్తంరెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, అయ్యస్వామి, ఏసేపు, రాజన్న, నరసింహరాజు, రాజు, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకల్లో అభిమాని సూరి మరణం..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అటికలగుండు సురేంద్ర నాయుడు వడదెడ్డ త గిలి సృహ కోల్పోవడంతో భాదితున్ని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపు అక్కడికక్కడే మరణించారు. వివరల్లోకి వెలితే ఆలూరు పట్టణంలో నివాసం ఉంటున్న సురేంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీలో యువనాయకుడిగా గుర్తింపుపొందారు.అత నిసేవలు మెచ్చి నాటి ఇంచార్జి కోట్ల సుజాతమ్మ వారికి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించారు. నాటినుండి నేటివరకు టిడిపి పార్టీకోసం అహర్నిశలు కృషి చేస్తున్న సురేంద్ర ఆదివారం ఆలూరులో జరగనున్న ముఖ్యమంత్రి జన్మదిన వేడక ల్లో తనదైన శైలిలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఎల్లప్పుడు తన భుజంపై పచ్చ కండువా వేసుకోనిదే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు కాదని అటువంటి నాయకుడికి దేవుడు చిన్న చూపు చూశారు. చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మిట్టమద్యాహ్నం ఎండలకు నినాదాలు చేస్తూ టిడిపి కార్యాలయం దగ్గరికి వెళ్లేసరికి కళ్లుతిరిగి వాంతులు కావడంతో తోటి మిత్రుని సహాయంతో ఆసుపత్రికి బయలుదేరారు.మార్గమద్యంలో మళ్లీ వాంతులు రావడంతో బైక్‌ను ఆపమని చెప్పి కిందికి దిగగా అక్కడి



వడదెబ్బకు మరణించిన సురేంద్ర నాయుడు



మరణించిన సురేంద్ర నాయుడు చంద్రబాబుతో , ఫైల్‌ఫోటో.

సృహతప్పి పడిపోయారని తెలిసింది. సురేంద్రను చుట్టుపక్కవారు పట్టుకొని ఆలూరు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. పార్టీలో పనిచేస్తున్న యువకుడు ఉన్నట్టుండి మరణించడంతో చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఉన్న టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు, రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు,వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ దపతులు, హొలగుంద నాయకలు శేషగిరి ,చిప్పగిరి మాజీ జడ్పిటిసి మీనాక్షినా యుడు,మాజీ ఎంపిపిలు కృష్ణ యాదవ్,బిల్లేక ల్లు వెంకటేష్, రాముయాదవ్, అశోక్ యాదవ్, నారాయణ,నరసప్పలు మృతదేహాన్ని చూసి దిగ్భ్రాంతి చెందారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే వారి ఆత్మకుశాంతి చేకూరాలని జనసేన నాయకులు తెర్నేకల్ వెంకప్ప,బిజెపి నాయకులు వెంకటరాముడు, వామపక్ష నాయకులు హనుమంతప్ప,భూపేష్‌లు దేవున్ని కోరినట్లు తెలిపారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు మెజర్ న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, గౌరీ గోపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో అన్నారు. ఓర్వకల్ మం డలం కొమరోలు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త అప్పన్న రోడ్డు ప్రమాదం జరిగి గౌరీ గోపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి వైద్యులతో వివరాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం కల్లూరు మండల పరిధిలోని తడకనపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త మా భాష అనారోగ్యంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మా భాష ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసు కుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇరు కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని తెలియజేశారు

## ఘనంగా రాజవర్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో డి.రాజవర్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాజవర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లా డుతూ మంచితనానికి మారుపేరుగా అతి తక్కువ సమయంలో ప్రజల మన్నలు పొందిన నాయకుడు రాజవర్ధన్ రెడ్డి నిలిచారాని, నియోజక ప్రజలకు ఏ ఆపద వచ్చిన అక్కున చేర్చుకున్న నాయకుడు రాజవర్ధన్ రెడ్డి, తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడు రాజవర్ధన్ రెడ్డి అన్ని అన్నారు. అయన కర్నూల్ ఎంపీపీ గా సేవాలాందించి అభివృద్ధిలో తన మార్క్ చూపిన నాయకుడు రాజా వర్ధన్ రెడ్డి సరిగా మూడు సంవత్సరాలక్రితం టీడీపి ఆదినాయకుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ లో పాల్గొని తిరుగు ప్రయాణంలో ప్రమాదవష్యత్ కారు టైరు పేలి జరిగిన ప్రమాదంలో రాజవర్ధన్ రెడ్డి మృతి చెందడం జరిగింది. రాజవర్ధన్ రెడ్డి మృతితో అయన అభిమానలకు, తీరని లోటని అయన అన్నారు. అయన మన మధ్యలో లేకపోయినా అయన జ్ఞపకాలు పదిలం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్, ఎంపీటీసీ ధనుంజయ్, భీమన్న, వెల్డింగ్ ఈరన్న, ముస్లిం మైనారిటీ జిల్లా విభాగ అధ్యక్షుడు దూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**డోన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే అమరావతి అభివృద్ధికి తాను నిరంతరం పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, టిఈ.పెద్దకేశ ̆వయ్యగౌడ్, శేషఫణిగౌడ్, ఓంప్రకాష్, చనుగొండ్ల శ్రీరాములు, ఉడుములపాడు మాజీ సర్పంచ్ ఆదినారాయణ, గోసానిపల్లె శ్రీరాములు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిప్పగిరిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చిప్పగిరి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చిప్పగిరిలో మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు ఆద్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆదివారం చిప్పగిరి అంబెద్కర్ సర్కిల్‌లో ఎంపిటిసి రజని,మండల కన్వీనర్ షేక్షావలి, నారాయణ,సర్పంచ్‌లు కొండా పురుషోత్తం,సురేష్, రామాంజిలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో నవ యువకుడిలా రాష్ట్రం కోసం పోరాడుతున్న అనితర సాధ్యుడు చంద్ర బాబు అని కొనియాడారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నేలను కాపాడుకుందాం

**– ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్**




మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి నేలను కలుషితం కాకుండ భవిష్యత్తు తరాలకు స్థిరమైన, సుస్థిరమైన సజీవ వనరుగా నేలను భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అని ప్రకృతి వ్యవసాయ జిల్లాప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కర్నూలు డిఏఓ కార్యాలయం నందు వ్యవసాయ డిప్లొమా కోర్సు చేస్తున్న డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్(డిఏఈఎస్)వారికి రిటైర్డ్ జెడిఏ నాగేంద్రయ్య ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా భూమిలోని సూక్ష్మజీవుల వైవిధ్యం పెరుగుతుందన్నారు. దీర్ఘకాలంలో పర్యావరణం దెబ్బతినకుండ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించే దిశగా కృషి చేసిన వారవుతామన్నారు. అనంతరం నేలతల్లి వీడియో వేసి చూపించి కషాయాల తయారీ గురించి తెలియజేసి వారి ముందు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కషాయాలు తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో నాచురల్ ఫార్మర్ అసోసియేట్స్ మల్లికార్జున, జగదీష్, మాస్టర్ ట్రేడర్ మాబువలి, ప్రకృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు జాతి భవితకు మార్గదర్శి సిఎం చంద్రబాబు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు జాతి భవితకు మార్గదర్శి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెదేపా సీనియర్ నాయకులు ఈవి రమణ అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆదేశాల మేరకు తెదేపా సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సిఎం చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి ప్రజలందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యుద్ధం శ్రీనివాసులు, బట్టు సుబ్బరాయుడు, ఎం మురళీ, బోయ వెంకటేశ్వర్లు, బోయ హనుమప్ప, తెలుగు శివ, షేక్ కలాం, మోటార్ వెంకటేశ్వర్లు, ముల్లా సాయి, చక్రపాణి, హోటల్ షేక్ అహ్మద్, మొల్ల మాసుమ్, బట్టు విజయరాజు, నారాయణ, గౌండ నాగేశ్వరరావు, లాల్ బాషా, కరీం, కటిక ఖాదర్, రంగముని, చాకలి చిన్న మద్దయ్య, వడ్డే బజారు, ఆటో బన్ను బాష, చిన్న రాజు, గౌండ రాముడు, గౌండ చిన్న సుంకన్న, టిడిపి యువ నాయకులు యుద్ధం శ్రీకాంత్, షేక్షావలి, గొల్ల విక్రం, ఆవులుదొడ్డి మధు, చాకలి వెంకటరమణ, గాజుల వెంకటేష్, గొల్ల మహేంద్ర, గాజుల వాసు, నరేష్, రామాంజి, గద్దం భరత్, అశోక్, హరి, నన్నూరు శేషావలి, చాకలి రాజు, పెయింటర్ రమేష్, రంగడు, సమర, చిన్న రాముడు, దస్తగిరి, హేమంత్, నరేంద్ర, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా లాడ్జీలలో తనిఖీలు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్‌లలో పోలీసు అధికారులు లాడ్జీలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జీలలో బస చేసిన వారి వివరాలు, రిజిస్టర్ ఆధారంగా ప్రతి గదిని తనిఖీ చేశారు. లాడ్జీల పరిసరాలు కనిపించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆధారిత ధృవపత్రాల ఆధారంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమానం వస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. లాడ్జీ యజమానులు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో అనుమానితుల వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జగింది. టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు తమవంతు కర్తవ్యంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పుల్లన్న, జోసఫ్, కళ్యాణ్, పుసులూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూమా కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. భూమా మాట్లాడుతూ చంద్రబాబు విజనరీ నేత అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరు ఆలీ, చాబోలు శివన్న తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఈస్టర్ వేడుకలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ఈస్టర్‌ను పురస్కరించుకొని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలను వెల్దుర్తి మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా చర్చిలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాస్టర్లు మాట్లాడుతూ మన దైవం ఏసు తిరిగి జీవించి వచ్చిన రోజును పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. అలాగే మండల కేంద్రంలోని ఏబీఎం చర్చి ఆధ్వర్యంలో వీరన్నగట్టు కొండపై ఏర్పాటు చేసిన శిలువ వద్ద క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కీర్తనలు ఆలపిస్తూ పట్టణంలోని కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, మెయిన్ బజార్ గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఏసేపు, సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన శిరివెళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యామా శ్రీకాంత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్లు, ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, ఎంపీటీసీ యామా శ్రీనివాసులు, రవి, లింగమయ్య, పార్థు, శేఖర్, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన ంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కోసిగిలో ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదినవేడుకలు



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకల ను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అటు తిక్కా రెడ్డివర్గం, ఇటు రాఘవేం ద్రరెడ్డివర్గాలుగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి వర్గం శ్రీరేణుక యల్లమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు చేసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. అలాగే తిక్కారెడ్డివర్గం కోసిగిలోని నీలకంఠ కాంప్లెక్స్ దగ్గర కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇలా ఎవరికివారు జన్మదినవేడుకలు జరుపుకోవడంతో మండలంలో రెండువర్గాలు ఎప్పుడు కలుస్తాయో.. ఎప్పుడు కార్యకర్తలు సంతోషంగా ఉంటారో.. తెలియని పరిస్థితి ఉందని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**సవరణ చట్టానికి నిరసనగా ముస్లిం సోదరుల భారీ ర్యాలీ**



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డోన్‌లో ముస్లిం సోదరులు శాంతియుతంగా భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని కబరస్థాన్ ఈద్గా నుండి ప్రారంభమైన ర్యాలీ రైల్వే గేట్లు మీదుగా, ఈద్గా మజీద్ , ఫ్లై ఓవర్ టర్నింగ్ చేరుకొని పాతబస్టాండ్‌లోని సమైక్యాంధ్ర కట్ట వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం పెద్దలు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలలో ఒకటైన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీకి సిపిఐ, సిపిఐ ఆయా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, మైనారిటీలు, ముస్లిం సోదరులు, ఆవాజ్ కమిటీ సభ్యులు, సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో సాహిత్యం, కళారంగం అభివృద్ధి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో సాహిత్యం, కళారంగం అభివృద్ధి చెందగలదని అవధాని ఆముదాల మురళీ అన్నారు. సిఎం చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా టీజీవి కళాక్షేత్రంలో ఏదురోజుల కార్యక్రమం ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం సిఎం చంద్రబాబు చిత్రపటానికి కళాకారులు పాలాభిషేకం చేశారు. ఇటీవల కళారత్న అవార్డులు అందుకున్న పత్తి ఓబులయ్య అవధాని కళారత్న మురళీతో పాటు ఉగాది పురస్కార గ్రహీతలు కందుకూరి అవార్డు గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో కళాకారులు పాలాభిషేకంలో పాల్గొన్నారు.

సూర్య



# గొప్ప పాలనాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

– భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన బాబు

– ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :గొప్ప ప్రజాపాలనాదృక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చే సే కార్యక్రమంతో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్‌తో పాటు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌లు హాజరై ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన రాజకీయ చతురత, ప్రజలను మెప్పించే నాయకుడిగా నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ సిటీ స్థాపన ఆయన విజన్‌కు నిదర్శనాలన్నారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలు రూపొందించగలరన్నారు. అభిమానులు, కార్యకర్తలు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి

## నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయ సమావేశం

**డోన్, మేజర్‌న్యూస్‌:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఆదివారం పట్టణంలోని వైయస్ఆర్ పార్టీ కార్యాలయంలో మండలంలోని వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, బుగ్గన అభిమానులతో ఆప్యాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వారివారి గ్రామాలలో నెలకొన్న సమస్యలు, వారి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, బుగ్గన అభిమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి బుగ్గన

## చంద్రబాబు పాలన తీరుకు దర్పణం అవధానం



**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవి కళాక్షేత్రంలో ఏడు రోజుల కార్యక్రమం ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం చంద్రబాబు చిత్రపటానికి కళాకారులు పాలాభిషేకం నిర్వహించారు. చీకటి రోజులు తొలగి వెలుగు వచ్చిందన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇటీవల కళా రత్న అవార్డులు అందుకున్న పత్తి ఓబులయ్య అవధాని కళారత్న మురళి తో పాటు ఉగాది పురస్కార గ్రహీతలు కందుకూరి అవార్డు గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో కళాకారులు పాలాభిషేకం లో పాల్గొని తమ హర్షం వ్యక్తం చేశారు కేక్ కట్ చేసి ఆయన జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం సాగిన అష్టావధానంలో దత్త పది మారేడు రాముడు నిశిదాక్షరి అవధానం సుధాకర్ శర్మ సమస్య ఎస్ ఎస్ పటేల్ అప్రస్తుతం ఇనాయత్ వర్ణన నీలిమ ఆసువు చంద్రమౌళిని నెస్తాక్షరి మధుసూదనాచారి నా పాట నీ నోట మహమ్మద్మీయ నిర్వహించారు ఈ సందర్భంగా అవధాని ఆముదాల మురళి మాట్లాడుతూ కళా రత్న అవార్డు అందుకున్న సందర్భంగా మొట్టమొదటిసారి కర్నూల్ లో అష్టావధాన నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు తిరుపతి వెంకట కవులు కొప్పరపు సోదరులు సివి సుబ్బన్న ఆశావాది ప్రకాశరావు వంటి వారు ఎందరో అవధానానికి సృష్టికర్తలుగా ఉండిపోయారన్నారు చంద్రబాబు పరిపాలనతో సాహిత్యం కళా రంగం అభివృద్ధి చెంద కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్స్ డి ఈశ్వరయ్య,సంఘ ఆంజనేయులు వాల్మీకి రాముడు జీవి శ్రీనివాసరెడ్డి, పి రాజారత్నం, యాగంటి ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు

## 25 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసిన

# రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** విదేశాల్లో ఉంటూ సొంత ఊరికి సేవ చేయాలన్న ఆలోచన రావడం ఎంతో ఆదర్శనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఉస్మానియా కాలేజీ రోడ్డులో ఉన్న టి.జి వెంకటేష్ మైనారిటీ షాదిఖానాలో ఆదివారం అమాన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ. ఫహాద్ ఏర్పాటుచేసిన స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 25 మంది బాగా చదివే పేద కుటుంబాలకు చెందిన ముస్లిం విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చెక్కులు అందించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సొంతూరికి ఎంతో కొంత సేవ చేయాలన్న ఫహాద్ ఆలోచన ఎంతో గొప్పదన్నారు. సేవ చేసే వాళ్ళను ప్రోత్సహించాలని ఆయన కోరారు. కొందరు వైసిపి నాయకులు ప్రజలకు సేవ చేయరు.. చేసే వాళ్ళని చూసి తట్టుకోలేరని మంత్రి మండపడ్డారు. ఈ కార్యక్రమం చేస్తున్న ఫహాద్ ఈ ప్రాంతంలో కట్టిన బ్యానర్లు వైసీపీ నేతలు చింపివేశారన్నారు. పిచ్చి పనులు చేస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇది వైసిపి ప్రభుత్వం కాదన్నారు. కర్నూలును అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో తాను ముందుకు వెళుతున్నానని.. మంచి పనులు చేస్తున్న తన మనుషులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోనన్నారు. ఇక వక్ఫ్ బోర్డు బిల్లు గురించి లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి చెప్పారు. ముస్లింలను ఇబ్బంది పెట్టే ఎలాంటి పనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెయ్యబోరని అన్నారు. వైసీపీ నేతలకు పని లేక రాజకీయ లబ్ది కోసం ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని, కర్నూలును అభివృద్ధి చేసుకునేందుకు ఎంతో కష్టపడుతున్నామని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు అన్ని ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, స్టేట్ హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి జహంగీర్ బాషా, సీనియర్ నాయకులు మెహబూబ్ ఖాన్, శేషు యాదవ్, మోహన్ రెడ్డి, హకీం, జనసేన నాయకులు పవన్, ఇతర నాయకులు, కార్యకర్తలు, టి.జి అభిమానులు పాల్గొన్నారు అనంతరం అమాన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఫహాద్ మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. 2016 సంవత్సరం నుండి ఏదోరకంగా సమాజానికి మంచి చేస్తూనే ఉన్నట్లు పేర్కొన్నారు. రేషన్ కిట్స్, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ పేదవారికి అండగా ఉంటున్నానని చెప్పారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. కర్నూలు అభివృద్ధి కోసం మంత్రి టి.జి భరత్ ఎంతో కష్టపడుతున్నట్లు ఫహాద్ చెప్పారు.

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లి మేజర్ న్యూస్ :** బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్లో హాజరైన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. ఈ సందర్భంగా వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి, ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏరియా ఆస్పత్రిలోని మహిళల వార్డులో పండ్లు పంపిణీ చేసిన మంత్రి.. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్న మంత్రి..



## భార్య, అత్తపై హత్యాయత్నం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో భార్య, అత్తపై హత్యయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చెరుకులపాడు గ్రామానికి చెందిన ప్రమీలమ్మ కుమార్తె రామేశ్వరమ్మకు కోడుమూరుకు చెందిన ఎర్రమలకు గతంలో వివాహమైంది. ఎర్రమల వేధింపులు తాళలేక రామేశ్వరమ్మ పుట్టింటికి వెళ్ళి తల్లి ప్రమీలమ్మతో ఉంటుంది. శనివారం 19వ తేది కోడుమూరులో తన బంధువుల శుభకార్యానికి హజరై తిరిగి వస్తున్న అత్త, భార్య వెంటన పడిన ఎర్రమల తన భార్యను కాపురానికి పంపించాలని అత్తను వేధిస్తూ రాత్రి చెరుకులపాడు గ్రామానికి చేరుకున్నాడు. దీంతో భార్య, అత్తలపై కోపంతో వారిద్దరిపై కిరోసిన్ పోసి హత్యయత్నానికి పాల్పడ్డాడు. భార్య తప్పించుకోగా, అత్త ప్రమీలమ్మకు శరీరం కాలింది. స్థానికులు వచ్చేలోపు ఎర్రమల పరారైయ్యాడు. దీంతో కాలిన గాయాలతో ఉన్న అత్త ప్రమీలమ్మను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రమీలమ్మ ఫిర్యాదు మేరకు అల్లుడు ఎర్రమలపై హత్యాయత్నం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## చంద్రబాబు అలుపెరుగని పోరాటం

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆరాటం

– ఘనంగా సీఎం బాబు జన్మదిన వేడుకలు




**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆరాటపడుతూ రాజధాని అమరావతితో పాటు ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ పటంలో ఉన్నతస్థానానికి తీసుకుని వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడు అని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్‌లాల్‌లు అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన పురస్కరించుకుని బాలాజీకాంప్లెక్స్‌లోని కౌన్సిలర్ శ్యాం కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఎండి ఫిరోజ్‌తో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫిరోజ్, శ్యాంలు మాట్లాడుతూ సంక్షోభాన్ని సైతం సంక్షేమంగా మార్చగల మేధావి చంద్రబాబు అని సంపద సృష్టించడం కూడా చంద్రబాబుకే సాధ్యపడుతుందని నాయకులు తెలిపారు. ఏడు పదుల వయస్సులో కూడా కాలంతో పోటీపడి పనిచేస్తూ నేటితరం నాయకులకు దిశానిర్దేశం చేస్తూ స్ఫూర్తి నింపుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్తున్న చంద్రబాబు స్ఫూర్తితో మంత్రి ఫరూక్ నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్తా, యోగా ఆనంద్, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ అధ్యక్షులు ఖలీల్‌లు పాల్గొన్నారు.